క్లుప్తంగా

సదానందస్వామికి గౌరవ డాక్టరేట్



అవార్డు అందుకుంటున్న సదానందస్వామి

కందుకూరు: హైదరాబాద్‌కు చెందిన చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నోజిగూడకు చెందిన కాకి సదానందస్వామి గురువారం రవీంద్రభారతిలో డాక్టరేట్ అవార్డు అందుకున్నాడు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న అతడిని గుర్తించి ఆ సంస్థ డైరెక్టర్ వైఎస్ చిన్నారావు, ఆర్గనైజేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ అనోస్ అవార్డు అందజేశారు. తనకు అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని ఈ సందర్భంగా సదానందస్వామి పేర్కొన్నారు.

విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న సంగీతరెడ్డి

హుడాకాంప్లెక్స్: బీజేపీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి డా.సంగీతారెడ్డి గురువారం సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణితో కలిసి వేంకటేశ్వరకాలనీలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలతో చర్చించి వారి అమూల్యమైన ఓటును బీజేపీకి వేసి చేవెళ్ల పార్లమెంటు దేశాభివృద్ధికి చేయూతనివ్వాలని అభ్యర్థించారు.

ఓటు వజ్రాయుధంతో సమానం



నివాళులర్పిస్తున్న నాయకులు

కందుకూరు: ఓటు అనే ఆయుధంతో రాజ్యాంగాన్ని రక్షించుకుందామని భారత్ జోడో అభియాన్ మహేశ్వరం అసెంబ్లీ ఇన్‌చార్జి, డీబీఎస్ రాష్ట్ర కార్యదర్శి గండు నర్సింహా పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణకు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుందామన్నారు. అంబేడ్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతుగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహా, ఎంపీటీసీల ఫోరం జిల్లా నాయ కుడు జోగు రమేష్, భారత్ జోడో అసెంబ్లీ కన్వీనర్ కె.స్వప్న, నాయకులు కొమ్ము తిరుపతి, శ్రీహరి ముదిరాజ్, యాదమ్మ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్



ఆరాధానోత్సవాల్లో భక్తులు

తలకొండపల్లి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మాదాయిపల్లిలో శ్రీ సద్గురు యోగి బాలీశ్వరి మాత ఆశ్రమంలో గురువారం ఆరాధనోత్సవాలను నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి కందూర్ శంకరయ్య ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను జరిపారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భూమానందస్వామి, దయానందస్వామి, సరేష్‌స్వామి, విశ్వామిత్రస్వామి, తపోభూమిస్వామి, శ్రీనివాసురెడ్డి, లక్ష్మినారాయణగౌడ్, లక్ష్మయ్య, అంజయ్యగౌడ్, మహేష్, శ్రీశైలం, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయండి

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం శుక్రవారం నిర్వహిస్తున్న కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. నూర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి హాజరుకానున్నారు.



నేదునూరులో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



కొత్తగూడలో రంజాన్ వేడుకల్లో ముస్లింలు



తుక్కుగూడ : రావిర్యాలలో ఈద్గా వద్ద..

భక్తిశ్రద్ధలతో రంజాన్

రంజాన్ పండుగను పురస్కరించుని గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో మహేశ్వరం వ్యాప్తంగా ఉన్న మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని సంతోషంగా గడిపారు. మత గురువులు రంజాన్ విశిష్టతను తెలియజేశారు. ప్రార్థనల్లో ఆయా పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. – సాక్షి, నెట్‌వర్క్



దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలో టీడీపీ మైనార్టీ విభాగం అధ్యకుడు జహంగీర్ నివాసంలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సబితారెడ్డి



మహేశ్వరం: నందుపల్లిలో ఈద్గా వద్ద..



పహాడీషరీఫ్ ఈద్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



వాదే ముస్తఫాలో మతపెద్దల ఆశీస్సులు తీసుకుంటున్న యువకులు



ప్రార్థనల అనంతరం పహాడీషరీఫ్ ఈద్గా నుంచి బయటకు వస్తున్న ముస్లింలు



షాహీన్‌నగర్‌లో ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న మజ్లిస్ నాయకులు



నందుపల్లిలో రంజాన్ వేడుకలో పాల్గొని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



మహేశ్వరం మసీదులో ..



దిల్‌సుఖ్‌నగర్: ఎండీ జహంగీర్ పాతియా ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

‘ఓర్వలేకే విమర్శలు’

కొత్తూరు: ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్‌ఎస్‌లు లేనిపోని ఆరోపణలు చేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుదర్శన్‌గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన పట్టణంలో పలువురు నాయకులతో కలిసి కాంగ్రెస్ ప్రచార రథంతో పాటు ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్‌ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినట్లు ఆరోపించారు.

నేటి నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ రథోత్సవాలు

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం గ్రామంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం, రథోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండోజు బాలక్రిష్ణచారి, ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ఉమాకాంత్‌చారి, కోశాధికారి నాగార్జున ఉపేంద్రచారిలు తెలిపారు. ఉదయం స్వామి వారికి మహాభిషేకం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అఖండదీపారాధన, అంకురార్పణ, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠాపన నిర్వహిస్తారని పేర్కొన్నారు. శనివారం ఉదయం 11.15గంటలకు వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కల్యాణం, అన్నదానంతో పాటు సాయంత్రం హోమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రాక

మంచాల: మంచాల మండల కేంద్రంలో బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరవుతున్నట్లు ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడు ఎడ్మా నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మంచాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10–00 గంటలకు విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని దీనికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

రంజిత్‌రెడ్డిని గెలిపించుకుందాం

కాంగ్రెస్ నాయకుడు జెడ్పీటీసీ జంగారెడ్డి



ముఖ్యనాయకులతో మాట్లాడుతున్న జంగారెడ్డి

బడంగ్‌పేట్: చేవేళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఇన్‌చార్జి బొక్క జంగారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం బడంగ్‌పేట్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ.. చేవేళ్ల బరిలో నిలిచిన రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేవెళ్ల పార్లమెంట్‌ను కానుకగా ఇవ్వాలన్నారు. అందరం కలిసికట్టుగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు లోకేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు సామ వరుణ్‌రెడ్డి, బాలకృష్ణ, అమృత నాయుడు, విజయ్‌కుమార్, భీమిడి చంద్రపాల్, సుభాన్‌యాదవ్, ఆనంద్‌రెడ్డి, అశోక్, శ్రీధర్, విఘ్నేశ్వర్, ప్రశాంత్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఐలయ్య, శ్రీశైలం, కొమురయ్య, మహేశ్, అరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్లీబర్డ్ పథకంతో ప్రయోజనం

- ఆసక్తి చూపుతున్న ప్రజలు
- అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ (ఫైల్)

తుక్కుగూడ: ఎర్లీబర్డ్ పథకంపై తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గృహ, వాణిజ్య, వ్యాపార యాజమానులు ఎర్లీబర్డ్ పథకం కింద ఐదు శాతం రాయితీ పొందేలా మున్సిపల్ శాఖ ఈనెల 30వరకు అవకాశం కల్పించిన నేపథ్యంలో ప్రజలు ముందుకొస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తుక్కుగూడ, రావిర్యాల, మంఖాల్, సర్దార్‌నగర్, ఇమామ్‌గూడ, దేవేందర్‌నగర్ కాలనీ, జిన్నాయిగూడలతో పాటు గ్రేటర్ కమ్యూనిటీ వెంచరుల్లో 6564 గృహాలు, దుకాణాలు ఉన్నాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.5 కోట్ల 13 లక్షలు ఆస్తి పన్ను లక్ష్యంలో 91 శాతం మేరకు మున్సిపల్ సిబ్బంది వసూలు చేశారు.

ఎర్లీబర్డ్ స్కీంకు అర్హులెవరంటే?

2023–24 ఆర్థిక సంవత్సరంలో నివాస, నివాసేతర ఆస్తులపై ఎలాంటి బకాయిలు లేకుండా పన్ను పూర్తిగా చెల్లించిన వారు ప్రస్తుతం ప్రకటించిన ఎర్లీబర్డ్ పథకానికి అర్హులు. రాయితీ పొందాలనుకునే వారు మార్చి 31 వరకు ఆస్తి పన్ను చెల్లించి.. ఏప్రిల్ 30 వరకు ముందస్తుగా చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుంది. తుక్కుగూడ మున్సిపల్ సిబ్బంది వార్డులు వారీగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు. ఎర్లీబర్డ్ పథకం ప్రారంభమైన మొదటి వారంలోనే 4 శాతం పన్ను వసూలు చేశారు.

పథకం వినియోగించుకోవాలి



ఎర్లీబర్డ్ పథకంపై మున్సిపాలిటీ వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నాం. గత ఆర్థిక సంవత్సరంలో పన్ను బకాయిలేని వారు ఈ పథకానికి అర్హులు. ఈ నెల 30 వరకు ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలి. మొదటి వారంలో రూ.20 లక్షల మేరకు వసూలు చేశాం.

– బి.వెంకట్రామ్ తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్

మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



ఇబ్రహీంపట్నం రూరల్: శుభాకాంక్షలు చెబుతున్న ఆదిబట్ల మాజీ అధ్యక్షుడు బాబు

తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని గురువారం పలువురు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ సర్పంచ్ కందాల లక్ష్మారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఏనుగు ఆనంద్‌రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిన్నయ్య, రాజు గౌడ్, శ్రీనునాయక్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్: మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండలంలోని ఎల్మినేడు గ్రామంలో నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

యాచారంలో..

యాచారం: ఎలిమినేడు గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాషా, సీనియర్ నాయకులు యాదయ్యగౌడ్, రాజునాయక్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పూలే ఆశయ సాధనకు కృషి



బాలాపూర్ చౌరస్తాలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి, నాయకులు



కందుకూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

కందుకూరు: పూలే ఆశయాలను సాధించినప్పుడే నిజమైన నివాళి అని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొర్వి సురేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర మీడియా కన్వీనర్ ప్రశాంత్‌యాదవ్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కొర్వి బాలకృష్ణ ముదిరాజ్, ఎంపీటీసీ కాకిరాములు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు పర్వతాలుయాదవ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బూసరమోని అంజయ్య, జంగయ్యముదిరాజ్, మహేందర్, సుధాకర్‌రెడ్డి, వీరాస్వామి, సురేందర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో..

తిమ్మాపూర్‌లో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో మంద యాదగిరి, దప్పు సురేష్, నల్లకిషన్, జంగయ్య, చందర్, శేఖర్, రమేశ్, కృష్ణ, కిరణ్, మహిపాల్ పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

కందుకూరు: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు డి.రాంచందర్ మాట్లాడుతూ.. జ్యోతిరావుపూలేని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అంకగళ్ల కుమార్, రాయికంటి శేఖర్, గాదె సత్తయ్య, ఆర్.అంజయ్య, రాంచంద్రయ్య, జి.రాజు, ఎం.చెన్నయ్య, సుజాత, మమత తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేటలో..

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాలాపూర్ చౌరస్తాలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా సబితారెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎం.దుర్గ, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బీఆర్‌ఎస్ మీర్‌పేట అధ్యక్షుడు కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం

హుడాకాంప్లెక్స్: బడుగుల హక్కుల కోసం జ్యోతిరావు పూలే అవిశ్రాంత పోరాటం చేశారని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం సరూర్‌నగర్‌లో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు మాజీ పర్యాటక సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కృష్ణారెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సీపీఎం కార్యాలయంలో..



మీర్‌పేట: పూలే జయంతి వేడుకల్లో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు



హుడాకాంప్లెక్స్: పూలే జయంతి వేడుకల్లో కృష్ణారెడ్డి తదితరులు

నిధుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎమ్మెల్యే సబితారెడ్డి

మీర్‌పేట: బీఆర్‌ఎస్ అధికారంలో లేనప్పటికీ నియోజకవర్గానికి రావాల్సిన నిధుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. గురువారం మీర్‌పేట లెనిన్‌నగర్‌లో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. చట్టబద్ధంగా నియోజకవర్గానికి రావాల్సిన నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. పదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, అన్ని వర్గాల అభివృద్ధికి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. కల్లబొల్లి హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో ఏం చేసిందని ప్రశ్నించారు. ఈ నెల 13న చేవెళ్లలో జరిగే కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, శ్రీనునాయక్, మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు లావణ్య, భూపాల్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.



కందుకూరు: బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువత

బీఆర్‌ఎస్‌లో పలువురు చేరిక

కందుకూరు: మండలంలోని సార్లరావులపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్‌నాయక్, గౌతమిరామ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే సబితారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఉపేందర్‌నాయక్, దేవేందర్‌నాయక్, రాజ్‌కుమార్, నరేష్, వెంకటేష్, రఘు, రాజేష్, శ్రీకాంత్ తదితరులకు సబితారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు.